కాంగ్రెస్‌కు ఓటేస్తే బీసీలు ఆగమే..!

బీసీల గొంతుక పార్లమెంటులో ఉండాల్సిందే..

బీసీ బిడ్డ కాసానిని గెలిపించుకుని తీరుతామంటున్న బీసీ సంఘాలు

కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆగమైపోతామని బీసీ సంఘాల నేతలు ఆందోళన చెందు తున్నారు. కాంగ్రెస్ నేతల మాయమాటలు నమ్మితే అధోగతిపాలవ్వడం ఖాయమని పేర్కొంటున్నారు. బీసీ కులాల పట్ల కక్షపూరితంగా వ్యవహరించడంపై బీసీ సంఘాలు మండిపడుతున్నాయి. బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే మా మద్దతు అంటూ ముక్తకంఠంతో నేతలు పేర్కొంటున్నారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ఎంపీగా ఉంటే మన హక్కులను సాధించుకోగలుగుతామని చెబుతున్నారు. బీసీలతోపాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను సైతం కలుపుకుని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని తీరుతామని స్పష్టం చేస్తు న్నారు. బీసీల హక్కుల సాధనకు జీవితాన్ని ధారబోసిన కాసానికి ప్రతిఒక్కరూ అండగా నిలువాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వ హించి రాజకీయాలకు అతీతంగా కాసాని గెలుపునకు కృషి చేస్తామని ఘంటాపథంగా చెబుతున్నారు.

- రంగారెడ్డి, మే 6 (నమస్తే తెలంగాణ)

బీసీ నేత కాసానిని గెలిపించుకుందాం

చేవెళ్ల ఎంపీగా బరిలో నిలిచిన బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుంటే బీసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. గతంలో ఎంపీలుగా ఇద్దరు నాయకులు పదవులు అనుభవించి, సొంత ప్రయోజనాల కోసం కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో చేరారు. ఆ పార్టీలు బీసీలను చిన్నచూపు చూస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. *- వడ్ల విష్ణు, చందనవెళ్లి(షాబాద్)*

పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపిస్తారు

చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిస్తే పార్లమెంట్‌లో బీసీల గొంతు వినిపిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో గత 40 ఏండ్లుగా బీసీ సమస్యలపై పోరాటం చేస్తూ, 96 బీసీ కులాలను ఏకం చేసిన గొప్ప నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్. అలాంటి బీసీ నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ నుంచి చేవెళ్ల ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పిం చడం సంతోషకరం. *- శ్రీశైలంగౌడ్, మక్తగూడ(షాబాద్)*

బీసీలందరూ ఒకేతాటిపైకి రావాలి

జనాభాలో 50 శాతం పైగా ఉన్న బీసీలు తమ సత్తా చాటుకునే సువర్ణావకాశం ఈ ఎన్నికల రూపంలో వచ్చింది. ఈ సందర్భంగా బీసీలందరూ ఒకే తాటిపైకి రావడం ఎంతో అవసరం. ఇన్నాళ్లు బీసీలను ఇతర పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వినియోగించు కోగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల జనరల్ స్థానంలో బీసీ అభ్యర్థి కాసానికి పార్టీ టికెట్ ఇవ్వడం మంచి నిర్ణయం.

- మేడిద రాజేందర్, నస్కల్, పరిగి మండలం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు సముచిత స్థానం

బీఆర్ఎస్‌లోనే బీసీలకు సముచిత స్థానం లభిస్తుంది. రెండు జాతీయ పార్టీలు కేవలం ఓట్ల కోసం బీసీల జపం చేస్తున్నాయి తప్ప ఏ మాత్రం ప్రేమ లేదు. ఈ ఎన్నికల్లో బీసీలకు సగం స్థానాలు కేటాయించడం ద్వారా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీసీ లపై పార్టీకి గల శ్రద్ధను ఆచరణలో చూపించారు. ఈ నేపథ్యంలో బీసీలకు న్యాయం చేయని, సముచిత స్థానం ఇవ్వని రెండు జాతీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి. *- కె.బాలయ్య, ఇబ్రహీంపూర్, పరిగి మండలం*

బీసీ నాయకుడికి పట్టం కడుదాం

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు పట్టం కడుదాం. సౌమ్యుడు, ఉన్నత విలువలు కలిగిన నాయకుడిని పార్లమెంటుకు పంపిద్దాం. బీసీల సమస్యలు తెలిసిన వ్యక్తి కాసాని. బీసీల సమ స్యలపై నిరంతరం పోరాటం చేసిన గొప్ప నాయకుడు. బీసీలను కూడగట్టడానికి ఎంతో కృషి చేసిన వ్యక్తి. అగర్భ శ్రీమంతులతో తలపడుతున్న బీసీ బిడ్డకు మద్దతు ఇద్దాం.

- జమాల్పూర్ సునీతా బాల్‌రాజ్, జాతీయ బీసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

ఆగర్భ శ్రీమంతులకు బీసీ ఉద్యమ నేతకు పోటీ

అగర్భ శ్రీమంతులకు బీసీ ఉద్యమ నేతకు పోటీ జరుగుతు న్నది. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీలను ఏకం చేయడానికి కాసాని చేయని పోరాటాలు లేవు. రెండు రాష్ట్రాల్లో ఉన్న బీసీల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. మన గురించి పట్టించుకునేవారికి ఓట్లు వేయకుండా ఇతరులకు ఓట్లు వేస్తే జాతిని తాకట్టు పెట్టినట్లు అవుతుంది.

- జయప్రద, తెలంగాణ ఆరె కటిక సంఘం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు

బీఆర్ఎస్ వస్తేనే బీసీల సంక్షేమం

బీసీల సంక్షేమం, అభివృద్ధిని కోరే బీఆర్ఎస్ పార్టీని గెలిపించు కుందాం. పార్లమెంట్‌లో బీసీల తరఫున పోరాడేందుకు పోటీలో ఉన్న కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించు కుందాం. ఈ ఒక్కసారి బీసీకి అవకాశం ఇద్దాం. బీసీలెవరూ అమ్ముడుపోకుండా మన జాతి బిడ్డను గెలిపించుకుందాం. కేసీఆ ర్‌కు కానుకగా అందిద్దాం. *- భాగ్యలక్ష్మి, శేరిలింగంపల్లి*

బురిడి కొట్టించే పార్టీలకు బుద్ధి చెబుదాం

మోసపూరిత హామీలతో మరోసారి గెలువాలనుకుంటున్న కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయి. బీఆర్ ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయం. అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరించే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు కోరుకుంటు న్నారు. ఈ ఎన్నికల్లో చేవెళ్ల బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నాం.

- దివ్య, శేరిలింగంపల్లి

బీసీ నేతకు టికెట్ కేటాయించడం గర్వకారణం

బీసీల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్‌ను జిల్లా ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారు. పార్టీలకు అతీతంగా బీసీలందరూ కలిసి ఆయనను గెలిపించాలి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్‌గా పనిచేసి ఎన్నో అభివృద్ధి పనులు చేయడంతోపాటు మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు జ్ఞానేశ్వర్. ఎన్నికల్లో బీఆర్ ఎస్ 50 శాతం సీట్లు బీసీలకు కేటాయించడం సంతోషకరం.

- శేఖర్, అత్తాపూర్

కాసాని గెలుపు పక్కా..

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు పక్కా. బీసీ యువకులందరూ గత 20 రోజులుగా ఇంటింటికీ తిరిగి బీసీల మద్దతు కూడగడుతున్నాం. పార్టీలకతీతంగా ఆయనను గెలిపిం చుకుంటాం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా ఒక్కసారి ఆలోచించి కాసానిని భారీ మెజార్టీతో గెలిపిస్తే బీసీల సమస్యలపై లోక్‌సభలో పోరాటం చేస్తారు. *- మణికంఠ, హైదర్‌గూడ*

బీసీలను ఏకం చేసిన నాయకుడు కాసాని

రాష్ట్రంలో 96 కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి, వారి సమ స్యలపై పోరాటం చేసిన ఘనత కాసాని జ్ఞానేశ్వర్‌కే దక్కుతుంది. అలాంటి నాయకుడిని గుర్తించిన కేసీఆర్ ఎంపీ అభ్యర్థిగా అవ కాశం కల్పించడం గొప్ప పరిణామం. బీసీల సమస్యలు పరి ష్కారం కావాలంటే కాసాని ఎంపీగా గెలవాల్సిందే. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలను చిన్నచూపు చూస్తే ఊరుకునేదిలేదు.

- మల్లికార్జున్, వికారాబాద్

బీసీల ఓట్లే అధికం

బడుగు బలహీన వర్గాలను అణగదొక్కుతూ రాజకీయాల్లో అవకాశం కల్పించడంలేదు. బీసీల ఓట్లే అధికంగా ఉన్నాయి. బీసీల ఓట్లతో ఎంతో మంది రాజ్యాధికారం చేపట్టారు. ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. రాజ్యాధి కారం కోసం బరిలో నిలుచున్న జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం. వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు అండగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉన్నది.

- మల్లికార్జున్, వికారాబాద్

బీసీలంతా ఏకతాటిపైకి..

ఈ ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చారు. మా ఓటు మేమే వేసుకుంటాం. కాసాని 96 కులాల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి. ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే నాయ కుడు. మా బలమేంటో అర్థమయ్యేలా చేసి చూపిస్తాం. బీసీ హక్కుల కోసం పాటుపడే నాయకుడు బీసీ అభ్యర్థి కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం.

- లక్ష్మప్ప ముదిరాజ్, గౌతాపూర్, తాండూరు

కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం. గ్రామాల్లో కేసీఆర్ నాయకత్వానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటిస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసేందుకు ఓటర్లు నిర్ణయించుకున్నారు. ప్రజా సమస్యలపై పూర్తిగా పట్టున్న నాయకుడు కాసానికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చి ఆ వర్గాలపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నది. ఈసారి బీసీని గెలిపించుకోకపోతే వచ్చేసారి బీసీలకు ఏ పార్టీ టికెట్లు ఇవ్వదు.

- నవీన్‌కుమార్, తాండూరు

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

• కేటీఆర్ రోడ్ షో సక్సెస్ • గాంధీనగర్ చౌరస్తా గులాబీ మయం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేటీఆర్, చిత్రంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే సబితారెడ్డి

గాంధీనగర్ చౌరస్తాలో నిర్వహించిన కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన జనం

బడంగ్‌పేట, మే6: మహేశ్వరం నియోజక వర్గం పరిధిలోని బడంగ్‌పేట గాంధీనగర్ చౌరస్తాలో నిర్వహించిన కేటీఆర్ రోడ్ షో సక్సెస్ అయింది. ఎక్కడ చూసినా గులాబీ జెండాలు చేత బూని జనం జై తెలంగాణ నినాదాలతో మార్మోగించారు. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మొదలు సభా ప్రాంగణా నికి చేరుకొని ప్రజలకు సందేశం ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభోవం తీసుకు రావాలని ఎమ్మెల్యే సూచనలకు బీఆర్ఎస్ నేతలు రోడ్ షో కార్యక్రమానికి తరలి రావ డంతో సభ గ్రాండ్ సక్సెస్ అయింది. కేటీఆర్ రాకతో సభలో ఫుల్ జోష్ వచ్చింది. కేటీఆర్ మాట్లాడుతున్నంత సేపు జనం ఆసక్తిగా వి న్నారు. చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకుంటామని జనం కేటీఆర్‌కు అభయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల వి క్రంరెడ్డి, కార్పొరేటర్లు సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి శోభా ఆనంద్ రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, యాతం పవన్ కుమార్ యా దవ్, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, లిక్కి భీమిడి స్వప్న జంగారెడ్డి, మమత కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రామిడి రాంరెడ్డి, అర్కల కామేశ్ రెడ్డి, అరవింద్ శర్మ, శ్రీనివాస్ రాజ్, రాజు నాయక్, విజేందర్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

'రాగిడి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి

• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

వాకర్స్‌ను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్ , మే 6: మల్కాజ్‌గిరి పార్ల మెంటు స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. సోమవారం ఉదయం సరూర్‌నగర్ వీఎం హోం మైదానంలో వాకర్స్‌ను కలిసి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతూ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ లకు అందుబాటులో ఉండి సేవ చేసే నాయ కుడు లక్ష్మారెడ్డి అని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు మాయ మాటలతో, అమలు కాని హామీలతో ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టేం దుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం డివిజన్ బీఆర్ ఎస్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, వీఎంహోం వాకర్స్ అసోసియేషన్ ప్రతిని ధులు బేర బాలకిషన్, నర్సింగ్ పాల్గొన్నారు.

సాయి కాలనీలో...

హయత్‌నగర్, మే 6 : మల్కాజిగిరి పార్ల మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షు రాలు శివగౌని అంజలిగౌడ్ కోరారు. సోమ వారం హయత్‌నగర్ డివిజన్‌లోని సాయి కాలనీలో అంజలిగౌడ్ ఆధ్వర్యంలో పలు వురు మహిళా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ ఎస్ గెలుపుతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యమవు తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు మాజీ సీఎం కేసీఆర్ పాలనను గుర్తుచేస్తున్నారని, మరోసారి బీఆ ర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఆమె వెంట నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ మోసం...

మన్సూరాబాద్: ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డికి మద్దతుగా సోమవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధి కుమ్మరిబస్తీలో బీఆర్ఎస్ డివి జన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డితో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కొప్పుల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధే మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయన్నారు. నాయ కులు సిద్ధగోని జగదీశ్‌గౌడ్, ఏలుకొండ రాం కోటి, వల్లభ్ అరుణ్‌బాబుయాదవ్, నాం పల్లి బాల్‌రాజ్, చెంగల్ చంద్రమోహన్ తది తరులు పాల్గొన్నారు.

నాగోల్ ఫతుల్లాగూడలో..

కాలనీల్లో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారా నికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుం దని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని వాగ్దానాలు చేస్తున్నారని నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరం జీవి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి ఫతు ల్లాగూడ సర్వేనెం. 58లో సోమవారం ఆయన ప్రచారం నిర్వహించారు.

సాయి కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అంజలిగౌడ్



ప్రచారం నిర్వహిస్తున్న విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిరంజీవి

కులం పేరుతో దూషించిన వ్యక్తికి ఏడాది జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు,మే6: కులం పేరుతో దూషించిన మహ్మద్ హఫీజ్‌కు ఏడాది జైలుశిక్ష, ఐదువేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శ్రీమతి భవాని తీర్పు నిచ్చారు. అదనపు పీపీ శేరి ప్రతాప్‌రెడ్డి కథనం ప్రకారం..యాచారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తలారి యాదయ్య గ్రామంలోని నిజాముద్దీన్ హోటల్ ఉండగా అదే గ్రామానికి చెందిన మహ్మద్ హఫీజ్ వచ్చి అకారణంగా గొడవ పెట్టుకుని కులం పేరుతో దూషించాడు దీంతో బాధితుడు యాదయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న యాచారం పోలీసులు హఫీజ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా న్యాయస్థానం శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

రంజిత్‌రెడ్డిని గెలిపించాలి

కందుకూరు, మే 6 : ప్రభుత్వ పథకా లను ప్రజలకు వివరించి రంజిత్‌రెడ్డిని గెలి పించడానికి కృషి చేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి తెలిపారు. మండల పరిధి లోని బైరాగిగూడతో పాటు అనేక గ్రామాల్లో రంజిత్‌రెడ్డి విజయం కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు.

మైనార్టీల సంక్షేమానికి కృషి

మలక్‌పేట, మే 6: ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని బీజేపీ హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత అన్నారు. గడ్డిఅన్నారంలోని మలక్‌పేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మంజులారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన మైనార్టీ మోర్చా ఆత్మీయ సమ్మేళనానికి ఆమె హాజరై మా ట్లాడారు.

డీఆర్‌సీ కేంద్రం సందర్శన

ఎల్బీనగర్ , మే 6: మల్కాజ్‌గిరి పార్ల మెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ డీఆర్‌సీ కేంద్రాన్ని ఎన్నికల సాధా రణ పరిశీలకులు, ఐఏఎస్ అధికారి డాక్టర్ ప్రియాంక శుక్లా సోమవారం పరిశీలిం చారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని సందర్శించిన ప్రియాంక శుక్లా మాక్‌పోల్, ఈవీఎంల కమిషనింగ్, సింబల్ లోడింగ్, పోస్టల్ బ్యాలెట్ తదిత రాలను పరిశీలించారు. స్ట్రాంగ్ రూంను సందర్శించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ అధికారి, అసిస్టెంట్ రిట ర్నింగ్ అధికారి పంకజ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం

మలక్‌పేట, మే 6: సైదాబాద్ మండల రెవెన్యూ పరిధిలోని మూసారాంబాగ్ శాలి వాహననగర్‌లో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతుంది. శాలివాహనన గర్ అంబేద్కర్ బస్తీ పక్కనున్న సర్వే నంబర్ 36 లోని కోట్లాది రూపాయల విలువచేసే సుమారు 500 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించి స్థలం చుట్టూ ఏకంగా ప్రహరీని నిర్మిం చారు. అయితే ఆ స్థలంలో ప్రభుత్వ స్థల మంటూ రెవెన్యూ అధికారులు బోర్డును ఏర్పాటుచేసినప్పటికీ, దానిపై నల్లరంగు పూసి బోర్డును తొలగించి, చుట్టూ సిమెంట్ బ్రిక్స్‌తో రెండువైపులా ప్రహరీని నిర్మిం చారు. స్థానికులు సువిధ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికా రులు ఘటనా స్థలానికి చేరుకొని పనులను నిలిపివేయించారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

క్రైస్తవుల సమస్యలను పరిష్కరిస్తాం

క్రైస్తవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, మే 6 : క్రైస్తవుల సమస్యలను పరిష్కరించటానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టిన మజ్లిస్ పార్టీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని భారీ మెజార్టీతో గెలిపించాలని మల క్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని ఓ హోట ల్‌లో ఏర్పాటుచేసిన మలక్‌పేట, యాకుత్ పురా, చాంద్రాయణగుట్ట, కార్వాన్, బహు దూర్‌పురా, చార్మినార్, గోషామహల్ నియో జకవర్గాల పరిధిలోని చర్చి పాస్టర్లు, క్రైస్తవసో దరులు, సోదరిమణులు ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. హైదరా బాద్ నగరంలో అన్ని వర్గాల ప్రజలకు మజ్లిస్ అండగా ఉందని అన్నారు. క్రైస్తవసో దరులు ఎదుర్కొంటున్న శ్మశాన వాటిక స్థలాల కేటాయింపులో ప్రభుత్వం పోరాటం చేసిన అంశాలను ఆయన ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరే టర్ మినాజుద్దీన్, సమీ, పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి ఇద్దరు బాలురు మృతి

బడంగ్‌పేట, మే 6: చేపల వేటకు వెళ్లి ఇద్దరు బాలురు మృతి చెందిన ఘటన పహ డీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ గురువారెడ్డి కథనం ప్రకారం.. ఎర్ర కుంట బార్కాస్‌కు చెందిన ఐదుగురు యువ కులు జల్‌పల్లి పెద్ద చెరువులో చేపలు పట్టడా నికి ఆదివారం వెళ్లారు. కాగా చెరువులో ఉన్న ఓ గుండు పై ఎర్ర కుంటకు చెందిన అబ్దుల్ వాహేద్, బార్కాస్‌కు చెందిన నహాదితో పాటు మరో వ్యక్తి చేపలు పట్టే ప్రయత్నం చేస్తుండగా ప్రమాదవ శాత్తు ఓ బాలుడు జారిపడ్డాడు. అతడిని రక్షించడానికి మరో బాలుడు చెరువులోకి దిగాడు. అతడు చెరువులో మునిగి పోతుండగా మరో బాలుడు దిగారు. ముగ్గురు చెరువులో మునిగి పోతున్న విషయాన్ని గమనించిన గట్టుపై ఉన్న మరో ఇద్దరు నీట మునిగిన ఒక వ్యక్తిని కాపాడారు. అప్పటికే ఎర్ర కుంటకు చెందిన అబ్దుల్ వాహేద్(14)బార్కాస్‌కు చెందిన నహాది(16) ఇద్దరు చెరువులో మునిగి పోయారు. స్థానికుల సమాచారం మేరకు పహాడీషరీఫ్ ఎస్ఐ శ్రీనివాస్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఎంత ప్రయత్నం చేసిన ఫలితం లేక పోయింది. ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగం లోకి దిగి మృతదేహాలను సోమవారం వెలికి తీశారు. పహాడీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

కందుకూరు, మే 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని ఎంపీపీ మంద జ్యోతి పాండు తెలిపారు.విశ్వే శ్వర్‌రెడ్డికి మద్దతుగా కందుకూరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు కష్టాలు వచ్చాయని తెలిపారు. దేశంలోని ప్రజల నరేంద్రమోదీ పాలనను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

ఆరుగ్యారంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

సరస్వతిగూడలో ఉపాధి కూలీల వద్ద ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు, మే 6 : అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పథకాలను అమలు చేయడంలో పూర్తిగా విఫ లమైనట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్ తెలిపారు. చేవెళ్ల పార్ల మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జానేశ్వర్ ముదిరాజ్‌కు మద్దతుగా సోమ వారం మండల పరిధిలోని సరస్వతిగూడ, అగర్‌మియగూడ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురుసాని సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాపురం లక్ష్మీ నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుక మేఘనాథ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు సురుసాని రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ కాకి రాములు, మాజీ సర్పంచ్‌లు ఈర్లపల్లి భూపా ల్‌రెడ్డి, రాము, గణేశ్,వడ్డెపల్లి రేవంత్‌రెడ్డి, యూత్ నాయకులు తాళ్ల కార్తీక్, బొక్క దీక్షిత్ రెడ్డి, కొండల్‌రెడ్డి, లిక్కి జంగారెడ్డి, డైరెక్టరు పొట్టి ఆనంద దేశం క్రిష్ణారెడ్డి, సురుసాని సుద ర్శన్‌రెడ్డి,రామకృష్ణ పాల్గొన్నారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరుతున్న సంరెడ్డి వెంకట్ రెడ్డి

మధురా నగర్, స్వేచ్ఛా నివాస్‌లో...

బడంగ్‌పేట, మే6: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మధురా నగర్, స్వేచ్ఛా నివాస్, రామిడిహిల్స్, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో మాజీ ఎంపీటీసీ సంరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల బీఆ ర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కోసం గడప గడపకు ప్రచారం చేశారు. కరపత్రాలు పంచుతూ గతంలో బీఆ ర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల తీరును వివరిస్తున్నారు. చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపిం చాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఓట ర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు మహేందర్ రావు, సంజీవ రెడ్డి, వెంకటేశ్, శ్రీశైలం, కాలనీ వాసులు తది తరులు పాల్గొన్నారు.

ఆలయ స్థలం కబ్జా

బడంగ్‌పేట, మే6: మున్సిపల్ కార్పొరే షన్ పరిధిలోని కుర్మల్‌గూడలో ఉన్న సర్వే నంబర్ 56,57లో దేవాలయానికి సంబం ధించిన వెయ్యి గజాల స్థలాన్ని ఆక్రమించు కొని ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారని కార్పొరేటర్ రోహిణి రమేశ్, నాయకులు ప్రేమ్ కుమార్ తదితరులు బాలాపూర్ తాసీల్దార్, బడంగ్‌పేట మున్సిపల్ కమిషన ర్‌కు వినతి పత్రం అందజేశారు.

బీఆర్ఎస్‌కే ప్రజాదరణ

ప్రచారం నిర్వహిస్తున్న పెండ్యాల నాగేశ్, బీఆర్ఎస్ నేతలు

ఆర్కేపురం, మే 6 : కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజా సంక్షేమం కోసం చేసిందే మిలేదని, బీఆర్ఎస్‌కే ప్రజాదరణ ఉన్న దని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్య క్షుడు పె ండ్యాల నాగేశ్ అన్నారు. సోమ వారం బీఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌కు మద్దతుగా ఆర్కేపురంలో ప్రచా రం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో జనం విసుగెత్తిపోయారని అన్నారు.